బికారి

1

అస్తమయ భాస్కరుడు తన అరుణకిరణ బాణాలతో విశాల వినీలాకాశము నే పచ్చికబయలులో తిరుగాడుతున్న మబ్బు లేళ్ళను వేటాడుతున్నాడు. ప్రకృతంతా బంగారు నీటి కొలనులో మునిగి లేచినట్లు మిసమిసలాడుతోంది.

ఆ పుంతలో దాదాపు పాతికమంది పిల్లలు - అక్కడ 'గూటుమ్మండ'— యిక్కడ 'చెడుగుడు' - ఆ ప్రక్కన 'దాగుడుమూతలు'— ఈ ప్రక్కన మరొకటి ఎవరి అర్హతలనుబట్టి వారు కేరింతాలాడుతూ ఆడుకొంటున్నారు. వారి చౌకళింపులకు చెలరేగిన ధూళులు భాషకందని ఏదో నవావేశంతో దిక్కులకు పయనిస్తున్నాయి. ఆడుకొనే అమాయకుల లేత దేహాలను నిమిరి అలపు మాన్పుతోంది చల్లగా మెల్లగా వీచే గాలి.

ఒక్కసారిగా పిల్లలందరూ ఎక్కడి వారక్కడే తక్కున ఆగిపోయ్యారు. పాతిక జతల నీలికళ్ళూ ఒకే లక్ష్యానికి కేంద్రీకరింపబడినయ్. దీపావళినాడు చిరుగాలికి రెపరెపలాడే దీపావళిలా ఆ లేతకళ్ళన్నీ కళవళపడ్డయ్.

క్షామ పిశాచి రక్తమాంసాలను పీల్చి పిప్పి చేసి మిగిలినదానిని మృత్యు రక్కసి కోసం విసిరిన ఎముకలగుప్ప ఆ పిల్లలు ఆట ఆటంకానికి కారణం. వారి భయాశ్చర్యాలకు హేతువు. క్రిందటి జన్మలో కూడా సంస్కారం లేక పూర్తిగా మట్టి కొట్టుకుపోయి ఉన్న జుట్టు కటి పొదలాగు గుబురుగా పెరిగిన జుట్టూ - దాదాపు మొఖాన్నంతనూ ఆవరించుకొనేలా పెరిగిన పెద్ద బవిరి గడ్డమూ - గడ్డకట్టి బీటలు వారిన దైన్యంలాంటి ముడుతలు పడిపోయిన నొసలూ—అతిలోతుగా పోయి జీవకళను కోల్పోయిన కళ్ళూ - ఎండిపోయిన ఎముకలు పైకి పొడుచుకొని వచ్చిన - సహజంగా విశాలమైన బోరా - ఏనాటినుండో నిండైన ఆహార మెరుగక గుంటపడిపోయి వెన్నెముక కంటుకుపోయిన జీర్ణోదరమూ — చీకి చిరిగిపోతున్న ! చాలీ చాలని మసిగుడ్డలాంటి గోచీ - తుప్పుపట్టిన సన్నని ఇనుప ఊచల్లాంటి కాలుచేతులూ గల ఒక బికారి పడుతూ, లేస్తూ- తూలుతూ జోగుతూ పిల్లలవైపు వస్తున్నాడు.

బికారి పిల్లల మధ్యనుండి పోతూ- వారి నొకసారి బెదురుగా ఒకసారి శూన్యంగా ఒకసారి ఆప్యాయంగా చూస్తూ కొంచెం ముందుకు సాగాడు. ఆ అభాగ్యుని లోకువ కనిపెట్టిన పిల్లలు ఆటలుకట్టిపెట్టి రణగొలతో వెంటబడ్డారు.

"ప్రభంజనం"

తూలుతూ ముందు బికారి - గెంతుతూ వెనుక పిల్లలూ నడుస్తున్నారు. కృష్ణ తమ్ముడి చెయ్యి పట్టుకుని రాము బావ ప్రక్కనే బెదురుతూ నడుస్తున్నది అలివేలు. ఎంత అల్లరి చేసినా బిత్తరిచూపులు చూడటం తప్ప ఏమీ చేయని బికారిలోకువ పిల్లల్ని మరింత సాహసకార్యానికి పురికొల్పింది. రాము తన చుట్టూ వెదికి నాలుగు వైపులా పొడిగా మొనలు తేరిన రాయి తీసి కృష్ణకు చూపి బికారి వేపు చెయ్యి ఝాడిస్తూ కన్నుకొట్టాడు.

"ఉండుండు! నేను కూడా ఓమంచి రాయి తీసుకోనియ్యి" కృష్ణ అక్కడున్న వాటిలోకల్లా ఊతంగా పల్చగా ఉన్న రాయితీసి "దెబ్బకి చూచావా ఎలాగుందో" అంటూ చూపుడు వేలితో రాయి మొనను రాస్తూ రాముకు చూపించాడు. దీనితో అక్కడిపిల్లలందరూ తలా ఒక రాయితీసుకొని ఒకేసారి బికారిమీద రాళ్ళవర్షం కురిపించారు. రాము విసిరిన రాయి బికారి కుడి జెబ్బమీద దాదాపు దబ్బంత గాయం చేసింది. వాసుగాడు విసిరినరాయి ఎడమ దవడను కత్తిలా చీరుతూ దూసుకుపోయింది. బాధితుడు రెండు గాయాల్నీ చెరి ఒక చేతితోనూ తడుముకున్నాడు. జెబ్బమీద దెబ్బ చేతికి సరిగా అందలేదు. ఉబికించిన రక్తం మెల్లగా గాయాల్లోకి చిందింది. బికారి బాధతో వణికాడు. వెనక్కి తిరిగి పిల్లలను భయంగా - దైన్యంగా చూచాడు. అతని అసహాయహృదయం కుమిలి కుమిలి ఏడ్చింది. యావత్ మానవసమాజంలో నూ పిల్లలమీద మాత్రమే మిగిలిన అతనికొద్ది విశ్వాసమూ సడలిపోతుంటే కళ్ళు చెమరించాయి. గాయాలనుండి రక్తం కారసాగింది.

బికారి స్థితిని చూచిన అలివేలు కెందుకో ఏడుపుపర్యంతమైంది. బావా, తమ్ముడూ చేసినపని అన్యాయమని గ్రహించిన ఆమె హృదయం ఆవేశపడింది. కాని ఆమె ఏం చేయగలదు గనుక! ఏమన్నా అంటే రాము బావ కొట్టనైనా కొడతాడు. లేకపోతే మర్నాడు ఆటకే రానివ్వడు! ఇక తమ్ముడికి తనంటే అసలే లెక్కలేదు!

2

ఊరిమధ్య ప్రవేశించారు ముందు బికారీ వెనుకపిల్లలూ. నడుస్తూనే బికారి నలువైపులా వేయికళ్ళతో చూస్తున్నాడు. ఒక పెద్దపెంకుటింటి సమీపానికొచ్చారు. ఆ యింటి దొడ్డిగోడమీదనుంచి వీధి కాలువలో 'తప్' మని ఒక విస్తరిపడింది. బికారి తక్కున ఆగాడు. విస్తరివంక చూచాడు. గొట్టం ఒకచివరినుండిచూస్తే రెండోచివర వెలిగే దీపకళికల్లా అతని కళ్ళు లోతుల్లోంచి మెరిశాయి. ఒక విసురుతో విస్తరిమీద పడ్డాడు. వెంటనే అతనిమీద కడుపులంటుకుపోయిన రెండు కుక్కలు పడ్డాయి. వాటిలో నల్లకుక్క విస్తరిపట్టుకున్న బికారికుడిచేతి మణికట్టు మీద లోతుగా కరిచి కసిదీరా పీకిపారేసింది. కరుస్తుంది! ఎందుకు కరవదు ? 'తమకు' లేకపోతే అనుభవించాలిగాని 'తమకు' ప్రాణాధారమైన వీటిమీదకూడా మానవులు దాడిచేస్తుంటే కుక్కలుమాత్రం కరవక ముద్దుపెట్టుకొంటాయా? బికారి విస్తరి వదలి వెనక్కి జోగిపోయాడు. గాయపు రక్తాన్ని పెదాలకు పులుముకుంటూ తన ముందున్న ప్రపంచాన్నంతా ఏ మహాకవీ- ఏ మనస్తత్వవేత్తా భాష్యం వ్రాయలేని దృష్టులతో చూచాడు తనచుట్టూ తాను చూచుకున్నాడు. కళ్ళు మళ్ళీ ఆశతో మెరిశాయి. రెండుగజాలదూరంలో సగం కుళ్ళి సగంవడిలిపోయిన ఒక పచ్చివంకాయను బికారి మరుక్షణంలో నములుతున్నాడు. పచ్చి వంకాయకాదు నల్లరాళ్ళు కూడా కరుగు

★ బికారి ★

తాయి అతని కడుపులో ఎగిసిన జ్వాలలకు. ఎదురుగా రోడ్డుమీద నిలుచున్న కుఱ్ఱమూకంతా విడ్డూరంగా చూస్తున్నారు.

"వంకాయ్ ఎలా పరపర నమిలేస్తున్నాడో" అన్నాడు బాబిగాడు ఆశ్చర్యపోతూ.

"ఒకరాచ్చసుడు మడుసులు మడుసుల్నే నమిలేసేవాడట. ఓనాడు మా తాతయ్య కథలో చెప్పాడు" అన్నాడు నానిగాడు.

"ఒకేల ఈడూ రాచ్చసుడేమోరా బాబు" రెండడుగులు వెనక్కు వేసి భయంగా చూశాడు బికారివంక చంటిబాబు.

"ఏమో బాబు యిక్కడుండకూడదు పోదాంరారా బాబీ" గోపీ తమ్ముణ్ణి పిలిచాడు.

"మూడరాపాపం ఎలా తింటున్నాడో. ఆకలేస్తుందేమోరా" జాలి ప్రకటించాడు బాబిగాడు. సర్వమానవ సామాన్యమైన హృద్భాషలో బికారిముఖంమీద రాసి ఉన్న 'ఆకలి'ని అక్షరం అక్షరం కూడబలుక్కుని యిప్పటికి చదవగల్గాడు బాబిగాడు.

"ఒరే రామన్నయ్యా కుడుములు తింటాడేమో పెడదామా' అన్నాడు వాసు.

"ఊఁ. బేగీపట్టుకురా పెడదాం. గమ్మున రావాలి మరి" పురికొల్పాడు రాము.

బికారి కళ్ళింతలు చేసుకొని రెప్పపాటు లేకుండా చూస్తున్నాడు పిల్లలవంక. అలా చూస్తున్న బికారిని చూస్తుంటే అలివేలుకు 'ఇందుకు' అనరాని దుఃఖం పొంగి కళ్ళ ద్వారా పొర్లింది. అదరిపాటుగా నిలుచున్న అలివేలు జడ రాము హఠాత్తుగా లాగాడు. అలివేలు వెల్లకిలా పడిపోయింది. రాము కంగారుపడుతూ అలివేలును లేవదీసి కళ్ళనీళ్లు చూచి గాభరాపడ్డాడు. కాని వెంటనే కొంత్త ధీమా తెచ్చుకుని "ఓస్ ఈ మాత్రందానికే ఏడుస్తున్నావా" అన్నాడు. ఆకళ్ళనీళ్లు తను లాగినందుకే ననుకున్నాడు వాడు. ఏదో కొంత్త ఊరడించవలసిన బాధ్యత తనమీద ఉంది కాబట్టి "పోయి మళ్ళీ మన ఆట మొదలెడదాం వస్తావా" అడిగాడు. అది రానన్నట్టు తల అడ్డంగా తిప్పింది.

ఇంతలో వాసు రెండుపెద్దకుడుములూ యింత తాటిరొట్టే పట్టుకొని వగర్చుకొంటూ వచ్చాడు. తనంతతాను వాటిని బికారి కివ్వడానికి వాడికి భయమేసింది. బాబిచేతి కిచ్చాడు. బాబిగాడు వెళ్ళియిద్దామని బికారి నొకసారి తేరిపార చూచాడు. తీరా దగ్గరికెళ్ళాక పట్టుకొని నమిలి మింగుతాడేమో వని వాడికి భయమేసింది. అక్కడున్న ప్రతి ఒక్కరూ వెనుదీశారు అవి బికారి కందివ్వడానికి. తాము మహాధైర్యవంతులమనీ, బలవంతులమనీ ఋజువుచేసుకోడానికి రోజూ ఒక అరడజనుమందిని - తమకంటె చిన్నవారిని - ఆటలో చావగొట్టి చెవులు మూసి యింటికి పంపించి రొమ్ములు విరుచుకు తిరిగే రామూ, పెదకాపూ, కృష్ణాగూడా వీపులు చూపారు.

"పోనీ దగ్గరికి గిరవెయ్యరా బాబీ" సలహా చెప్పాడు నానిగాడు. గిరవెయ్యడానికని ఎత్తిన బాబిగాడి కుడిచెయ్యి వెంటనే పట్టుకుంది అలివేలు. బాబిగాడు ప్రశ్నార్థకంగా చూచాడు అలివేలు వంక.

"గిరవెయ్యకు, ఇటుతే నేను పట్టుకెళ్ళి యిస్తాను" వీరులనుకొన్నవారంతా ఆశ్చర్యంతో చూచారు అలివేలును. ఇంతవరకూ తదేక ధ్యానంతో రొట్టే - కుడుములవంకా చూస్తున్న బికారి కళ్లు అలివేలు మీదికి సంభ్రమంగా తిరిగాయి. బాబిగాడు సందేహిస్తున్నాడు వాటిని అలివేలు కివ్వడానికి.

"ఇటుతే, నే నిస్తానన్నాగా విసిరితే మట్టికొట్టుకు పోతాయ్" మళ్ళీ పృచ్ఛించింది అలివేలు.

"ఒరే! బాబీ యివ్వరా ఏమాత్రం యిస్తుందో అదీ చూద్దాం. దగ్గరి కెడితే వాడు దీన్ని నమిలి మింగుతాడు. రాచ్చసుడురా బాబూ వాడు" నానిగాడు భయపెట్టాడు. తమ మగ పిల్లలెవరూ చేయలేనిది ఆడపిల్ల అలివేలు చేయడానికి సాహసించిందంటే మగవారి తరఫున వాడికి తలకొట్టేసినట్లయింది.

బాబిగాడు యిచ్చాడు. అలివేలు అవి పట్టుకొని మెల్లగా - నిర్భయంగా కొలువవాలు దిగింది. కృతజ్ఞతతో విద్యుత్ శలాకలలాగు మెరిసిపోతున్న కళ్ళతో బికారి అలివేలును కలయచూస్తూ దోసిలి పట్టాడు. అలివేలు దోసిట్లో వేసింది. బికారి కళ్ళు హర్షజలంతో చెమ్మగిల్లాయి. అతని హృదయం ఆ పిల్లలమీద కృతజ్ఞతతో నిండింది. వారిని వేయి విధాలు మూగగా దీవించాడా అభాగ్యుడు. పది నిముషాల క్రితమే పిల్లలమీదకూడా పోయిన విశ్వాసం తిరిగి శతాధికమై అతనిలో ప్రవేశించింది. దానితో అతని దీనవదనం వేయి దివ్వెల కాంతితో ప్రకాశించింది. అతనికా కుడుములూ - రొట్టె గడ్డకట్టిన అమృతం, అంత ఊరిమిన మేఘం ఆ మాత్రం కురియదా!

"నాకూ భయంలేదు. నేనూ ఇవ్వగల్ను. మరి నన్ను ఎవరూ యిమ్మనలేదుగా"

> మిత్రుడు: అదేమిటోయ్; భాయ్! అలా దిగులుగా వున్నావేం?
>
> చిత్రకారుడు: ఇంత కష్టపడి వేసిన బొమ్మ పాడైపోయిందోయ్.
>
> మిత్రుడు: ఏం? ఏం పాడైంది?
>
> చిత్రకారుడు: ముక్కు.
>
> మిత్రుడు: పోనీ దిద్దెయ్యలేక పోయావా?
>
> చిత్రకారుడు: అదే చూస్తున్నాను. కానీ - అసలు యిందులో ముక్కు ఎక్కడ వేశానో తెలియటం లేదు!

అన్నాడు రాము బోర్ల పడిపోయిన మగతనాన్ని నిలబెట్ట ప్రయత్నిస్తూ.

"నేనూ అంతే. నాకూ భయంలేదు వాడంటే" కృష్ణ అందుకున్నాడు.

"నేను మాత్రం?" అన్నాడు పెదకాపు బోర విరుస్తూ.

3

కబంధహస్తాలలో చీకటిరేఖలు సంధ్యను కౌగలించుకున్నాయ్. క్రమక్రమంగా కాలాంజనం ఎగబోసినట్టు - హాలాహలం కళ్ళాపుజల్లినట్టు చీకటి నలువైపులా వ్యాపించింది. ఆకాశంమీది కొద్ది నక్షత్రాలు చిక్కటి చీకటిని చీల్చుకుంటూ ప్రకాశింప ప్రయాసపడుతున్నయ్.

పుంతలో బికారి వెనుకనుంచి వచ్చిపడుతున్న రాళ్ళ వర్షాన్నుండి తప్పించుకోడానికి కంగారుగా నడవబోయి పాదం మడతపడి బోర్లపడ్డాడు. అక్కడే ఉన్న ఒక తాటి గరిగమ్మ అతని నొసల్ని క్రూరంగా కోసింది. నోటినిండా యిసుక కూరుకుపోయింది. తొందరగా లేవాలనే విశ్వప్రయత్నంతో నిర్జీవమైన అతని అవయవాలు మెలికలు తిరిగి పోతున్నాయ్.

"ఇక పోతాడులే దొంగవెధవ" కొద్దిదూరాన్నుండి వినిపించిందో మానవకంఠం. బికారిని ఊర్లోంచి తరిమివేయడానికివచ్చిన యిద్దరు యువకయోధులు వెనుతిరిగి పోయారు.

రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు ఈ క్రింది అంశాలను గమనించ ప్రార్థన.

ప్రచురించని వానిని త్రిప్పిపంపగోరే వారు బుక్‌పోస్టుకు అవసరమైన స్టాంపులను, రచనలూ, చిత్రాలూ ఫోటోలతోనే చేర్చిపంపాలి.

బుక్ పోస్టుకు అణా స్టాంపుకు తక్కువ కాకుండా పంపాలి.

రచనలను కాగితానికి ఒకే వైపున సిరాతో వ్రాసి పంపాలి.

ఫోటోలు కనీసం కార్డు సైజులో వుండాలి. నెగటివ్‌లు స్వీకరించబడవు.

చిత్రాలు ఇండియన్ ఇంకుతో వేసిపంపాలి. రంగుల చిత్రాలు స్వీకరించబడవు.

ప్రచురణ విషయాన్ని వెంటనే తెలియచెయ్యడం కష్టం.

నిరాకరించబడిన వానిని త్రిప్పి పంపడానికి మాకు కనీసం ఒక మాసమైనా వ్యవధి అవసరం.

ప్రచురించే వానిని గురించి ప్రచురించే ముందు మాత్రమే తెలియపరచగలము.

రచయితలూ, చిత్రకారులూ సహృదయంతో సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకులు.

సుమారు పదిగంటలవుతోంది. కీచురాళ్ళ రొదతో ప్రకృతి తల్లక్రిందులై పోతోంది. గాలివేగం కొద్దికొద్దిగా హెచ్చ నారంభించింది. గాలి విసురుకు చెట్లు తలలు వంచి తిరిగి ఎత్తేటప్పుడు కలిగే "బంయ్" మనే భయంకర సంగీతం ప్రకృతి ఎందుకో విడిచే బలమైన నిట్టూర్పులా ఉంది.

కలశక్తి నంతనూ కేంద్రీకరించుకొని మెల్లగా లేచాడు బికారి. నోటిలో కూరుకుపోయిన యిసుకను తొలగించుకోడానికి రెండుమూడు సార్లు "థూ థూ" మని ఉమిశాడు. కాని ఆ రెండుమూడుసార్లూ శక్తిలేని అతని పెదాలు ఉమిసిన దానిని అతని శరీరం దాటిపోనివ్వలేదు. ఒంటికంటుకున్న మట్టిని దులుపుకోనే ప్రయత్నంలో ఉమ్మినీ మట్టినీ కలిపి వళ్ళంతా పులుముకున్నాడు. మెల్లగా ముందుకు సాగాడు. నడుస్తున్నాడు; తూగిపోతూ. దాహంతో పేగులు అరిపోయాయ్. నదిప్రక్కకు తిరిగాడు. బీభత్సంగా ఊగిపోతున్న పెద్ద చింతచెట్టు పెనుభూతంలా కనిపించింది. దాని క్రిందికి చేరాడు. తన కాళ్ళక్రింద స్థలం-ఎందరో మానవులు లౌకికవిచారాలన్నీ మరిచి శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటున్న స్థలమని అతనికేం తెలుసు? అతనికేదో ధ్వని వినిపించింది. ప్రక్కనే జలజలపారుతూ సాగుతున్న 'దొంగయేరు' సవ్వడి అది. దాహం తీర్చుకొందామనే ఆశతో రేవుకోసం వెతికాడు. కనపడలేదు. కాలికి తగిలిన చింతవేళ్లు ఆధారంగా కొద్దిగా యేటిలోకి దిగజారాడు. ఒకచేతితో వేళ్లుపట్టుకొని రెండవచేతితో నీరుతీసుకొని దాహం తీర్చుకున్నాడు. మెల్లగా ఎగ్రాకి చింతక్రిందికి వచ్చాడు. కాళ్ళు మరి కదలనివ్వలేదు. అప్రయత్నంగా కుదబడి చెట్టుబ్రూనుకు చేరబడి కన్నుమూశాడు. నిద్రాదేవి అలసిపోయిన అతని శరీరాన్ని తన అమృతహస్తంతో నిమిరింది.

బికారి ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. రెండు నక్కలువచ్చి అతనిచుట్టూ తిరిగి నిరాశతో తొలగిపోయినయ్. అతని ఉనికినే గమనించని ఒక త్రాచు అతని కాలుమీదుగా జర్రున ముందుకు సాగిపోయింది. అయినా బికారి ప్రశాంతంగానే నిద్రపోతున్నాడు.

రాత్రి పన్నెండు గంటలయింది. ఆకసం మీద అక్కడక్కడా చెదిరి మసిగుడ్డల్లా ఎగురుతున్న మబ్బుతునకలన్నీ పరస్పరం ఆకర్షించుకొని ఒకదానితో ఒకటి ఐక్యమై తిరిగి విచ్చలుకుని విస్తృతమైనల్లగొడుగులా ఆకాశమంతా కప్పాయి. గాలి చల్లగా వీచింది. కొద్దిసేపటికి చిన్నచిన్న తుప్పర్లు ప్రారంభమైనాయి. తుప్పర్లు చినుకులుగా మారాయి. గాలివేగం రానురాను హెచ్చింది. మానవనేత్రాలు భరించలేనంత కాంతులతో మెరుపులూ-సురభిరంగుల్లా ఉరుములూ ప్రారంభమైనాయి. ఒక్కొక్క మెరుపుతో ప్రపంచమంతా 'జిగేల్' మని నలిగిపోతోంది. ఒక్కొక్క ఉరుముతో భూగోళం బ్రద్దలైపోతుందా - ప్రాణికోటి గుండెలుపగిలిపోతాయా అనిపిస్తోంది. మెరుపులు-ఉరుములు వాన-గాలి. గాలి, వాన. యుగయుగాలుగా మానవకీటకాలు తన మీద సాధించిన అధికారమెంతవరకో సేపు నిరూపించదలుచుకొన్నదల్లే విజృంభించింది ప్రకృతి. పెరేగిన ప్రకృతిని ఆపగల సమర్థులెవరు? మానవులా?! ప్రకృతి నానాటికి అర్థమౌతుందని కృతజ్ఞత మాపక నానాటికీ ప్రకృతి మీద విజయం సాధించి కైవసం చేసుకుంటున్నామని విసుస్తారు. భూలోకొన్ని కొన్ని కొన్ని క్షణాల్లోనే ముంచి పారెయ్యాలనే పట్టి ఆవేశంతో వర్షిస్తోంది ఆకాశం.. గాలి వేగం అంచనా వెయ్యలేం. చెట్లు కొకటి వేళ్ళతో భళ్ళున కూలిపోతున్నాయి. కొమ్మలు ఫెళ్ళున విరిగిపోతున్నాయి.

తళుక్కుమని మెరిసింది. భయంకరంగా ఊగిపోతున్న చింత క్రింద బికారి గొంతుకూర్చున్నాడు. పగబట్టి కృశించిపోయిన నల్లత్రాచుల్లాంటి చేతులు కాళ్ళకుగట్టిగా ముట్టాడు. మోకాలి ముడుకులతో దవడలు నొక్కుకుంటూ గజగజ వణికిపోతున్నాడు ఎముకల్ని సైతం రంపం పట్టుతున్న చలితో.

అతని ప్రక్కనే 'దొంగయేరు' పొంగుతూ - గొప్పతరవడితో - మృత్యుగుహల్లాంటి సుడిగుండాలతో ప్రవహిస్తున్నది గట్లను కోసుకొని పరిగెత్తే - యేటి ఉధృతానికి ఒక పెద్ద బెల్లు విరిగి యేటిలో పడింది. ఆ బెల్లు ప్రక్కనే ఉన్న ఒక ఈతచెట్టు యేటిలోనికి నెమ్మదిగా వంగింది.

4

తెల్లవారు ఝామున మూడైంది. చిన్న చిన్న తుప్పర్లు తప్పితే వర్షం తగ్గిపోయింది. గాలికూడా చాలావరకూ శాంతించింది. కాని అప్పుడప్పుడూ మెరుపులూ, ఉరుములూ గతించిన ప్రళయానికి చిహ్నాలుగా మిగిలాయి. మబ్బులింకా విడిపోలేదు. ఆకసం అంతలోనూ ఎంత వెదకినా మచ్చుకొక్క నక్షత్రం కూడా కనుపించటం లేదు. బహుశః నక్షత్రాలన్నీ గాలివేగానికి రేగుపళ్ళల్లా రాలిపోయుంటాయి.

చెట్టుక్రింద బికారి వణికిపోతున్నాడు. అప్పుడప్పుడూ ఒక్క జుట్టునుంచి ముఖం మీదకి కారే నీటిని తుడుచుకుంటున్నాడు. ముడుచుకుపోయిన అవయవాల్ని ఒక్కసారి సాగదీసుకొని స్వాధీనంలోకి తెచ్చు

★ బికారి ★

కుందామని లేచి నిలుచున్నాడు. హఠాత్తుగా రెండు టార్చిలైట్ల నిశితకాంతులు అతనిమీదికి గురిచేయబడ్డాయి.

“కదిలావంటే చచ్చిపోతావు” గర్జన వినిపించింది దూరంనుంచి మరుక్షణంలో. కాంతివల్లే నైపుకు చీకట్లుకమ్మిన కళ్లతో బికారి బిత్తరిచూపులు చూచాడు. బెదరి కొంచెం వెనక్కు తగ్గాడు. మరికొన్ని సెకన్లలో యమదండాల్లాంటి బడితెలతో ముగ్గురు యువకులు ప్రత్యక్షమయ్యారు. బికారి భయంగా చూచాడు వారి వంక. ఇంతవరకూ ప్రకృతిచేసిన మహా సంక్షోభానికి అతడు ఈషణ్మాత్రమూ చలించలేదు గాని వారిని చూడగానే నిలువునా కూలబడి పోయాడు. మానవులు సామాన్యమా మరి!

“ఎక్కడదాచావో చెప్పు. లేకపోతే...” గద్దిస్తూ కఱ్ఱ చూపాడు ఒకడు. ఒక టార్చిలైటు కాంతి బికారి ముఖంమీద ప్రకాశిస్తూనే ఉంది. భయోత్పాతమైనా అతనికోసం ప్రకాశించేకాంతి అతని జీవితంలో అదొక్కటే.

బిత్తరిచూపులు చూడటం తప్ప బికారి కిక్కురుమనలేదు.

“చెప్పవేంరా! దొంగగాడ్దీ” కఱ్ఱతో బికారి బోరమీద పొడిచాడు. చింతనూను మీదికి విరగబడ్డాడు బికారి.

“చెప్పు తొరగా కంచం ఎక్కడ దాచావ్” అదిలించాడు టార్చి గురిపెడుతున్న మనిషి!

బికారి లేచి నిలబడటానికి ప్రయాసపడుతున్నాడు.

“నించో సరిగా”

“...............”

“చెప్పు వెండికంచం ఎక్కడ దాచావో”

“...............”

“చెప్పరా వెధవా” చించుకుంటున్నారు. బికారి అవుననడు. కాదనడు. ఊరికే చూస్తాడు శూన్యంగా. ఇంతవరకూ కొంతదూరాన్ని నిల్చున్న మూడోమనిషి కొంచెం దగ్గరికి వచ్చి బికారిని పరీక్షించి అన్నాడు.

“ఒరే గంగన్నా! వీడు, రాత్రి నేనూ సుబ్బారావూ ఊర్లోంచి తరిమేసిన దొంగ వెధవేలాగున్నాడురా.”

“అయితే మొత్తానికి ఊరొదిలిపోలేదన్న మాట”

“ఎలావస్తాడు వచ్చినపని కాందే”

“ఇంక మనం చెయ్యాల్సిన పని చేస్తేనే గాని వీడు చెప్పడు” అంటూ బడితె త్రిప్పి వేశాడో బలవంతుడు బికారి ఎ గాలుమీద. ఫెళ్లుమని వినిపించింది ఎక్కడనుంచో నూతిలో ధ్వనిలాగ. “అమ్మా” అరిచాడు. బికారి కుప్పగా కూలిపోయాడు. చివికి జీర్ణించిపోతున్న మానవత్వానికి సవాల్ లా ఉంది ఆ ధ్వని.

“లేచి నిలబడు”

“నిలబడవేరా”

చచ్చినపామును పొరవేయడానికి జంకి నడుముక్రింద కఱ్ఱదూర్చి ఎత్తివ్వటు, నేల కంటుకు పోయిన బికారి నడుముక్రింద బడెత పెట్టి కొద్దిగా లేవదిసి విసిరాడు ఏ గాలు విరగొట్టిన బలశాలి. ఏటిఅంచు నే పడ్డాడు బికారి.

“నాటకం ఆడుతున్నాడు.”

విసిరిన ఆసామీ బికారిదగ్గరకు నడుస్తున్నాడు. ఏటి ఉరవడికి బికారి క్రింద గట్టు

S. 205-50 TL

కెల్లు విరిగి బల్లనపడింది ఏటిలో...కంగారుగా టార్చి వేశారు ఏటిలోకి. ఒక పెద్దసుడిగుండం ఆ అభాగ్యుణ్ణి అప్యాయంగా కౌగలించుకుంటోంది. వెలవెలపోతూ చూస్తున్నారు ముగ్గురూ. సుడిగుండం తల్లిలా అతన్ని తనలో దాచుకొంది.

"అరె! యిలాపడిపోతాడనుకోలేదే"

"ఇంతకూ కంచం ఎక్కడదాచాడో చెప్పకుండా చచ్చాడు"

"పాపం! అలా చచ్చిపోతాడనుకోలేదురా"

ముగ్గురూ వెతికారు చుట్టుపట్ల వెండి కంచంకోసం. కాని లాభంలేకపోయింది. వచ్చినదారినే నడుస్తున్నారు ముగ్గురూ సాలోచనగా.

"ఆశ్టే గింజుకోకు కుళ్ళపొడిచెయ్యగలను తెలుసా" ముందునుంచి వినవచ్చింది. ఆరుగురు యిద్దరు బలిష్టుల్ని రెక్కలు విరిచి కట్టి తీసుకొస్తున్నారు.

"దొంగలు దొరికారురా రాజియ్యా."

"దొంగలా!" ఇంచుమించు ఒక్కేసారి అన్నారు ముగ్గురూ.

"ఇదిగో కంచం. అలా చూస్తారేంరా, మమ్మల్ని చూచి దొరయ్యా బాబయ్యగారి దొరువుదగ్గర గచ్చపొదలో నక్కారు పాపం."

రాజియ్య కంచం పుచ్చుకున్నాడు. రంగన్న టార్చి వేశాడు కంచం మీదికి. ఆ వెండికంచంలో - టార్చి కాంతిలో రాజియ్యకు కనపడింది అతని ప్రతిబింబం కాదు. "అమ్మా" అని ఒరిగిపోతున్న బికారి ప్రతిబింబం.

"బికారీ!" రాజియ్య పిచ్చివాడులా పెద్దగా అరిచి కంచంవదిలేసి కాళ్లు నరికిన వాడిలా కూలబడ్డాడు.

"అదేంరా రాజియ్యా!!"

"చెబుతాంలే నడండి" తతిమ్మా యిద్దరూ బుర్రలు దించి రాజియ్యను చూచారు.

మెరిసింది. ఊరిమింది. ★

దుబారాకి అంతు ఏమిటీ!

★

కవిగా దేశంలో చాలా పేరు సంపాందించిన ఒకవ్యక్తిని ఒకానొక ఫిలిం స్టూడియో అధికారులు నెలకు మూడు వేల జీతం మీద తమ సంస్థలో కథకుడుగా తీసుకొన్నారు. అతను వెంటనే వచ్చి చేరాడు. కానీ చెయ్యటానికి ఏమీ పని కన్పించేది కాదు. ఒకరోజు స్టూడియో యజమానితో చెప్పాడు-పని ఏదీ లేకుండా కూర్చోటం తనకు చాలా కష్టంగా వుందని. యజమాని అర నిమిషం ఆలోచించి - "మన స్టూడియో చూడటానికి ప్రతి రోజూ ఎందరో ఆడవాళ్లు వస్తుంటారు. మీరు, మరోలా అనుకోకపోతే, ప్రతిరోజూ వాళ్లని వెంట పెట్టుకొని స్టూడియో అంతా చూపించేట్లయితే, ఆడవాళ్ల మన స్తత్వాలు తెలుసుకోనేందుకు మీకు అదొక మంచి అవకాశం అవుతుంది. అలా చేయండి." అన్నాడు.

గతిలేని కవి అందుకు ఒప్పుకొన్నాడు. ఆమరునాడే కాలేజీ గరల్సు జట్టు ఒకటి స్టూడియో చూడటానికి వచ్చింది. ఇతడు వాళ్లని వెంటబెట్టుకొని వెళ్లి స్టూడియో అంతా చూపిస్తున్నాడు. అక్కడ ఒకమూల బ్రహ్మాండమైన భవనం వుంటే, 'అదేమిటి'ని వారిలో ఒక అమ్మాయి యితన్ని అడిగింది.

"అదా? అదీ...పనికిరాని కాయ్యాగర్రా పడేసే కొట్టు" అన్నాడు ఆకవి.

"చూశావటే సరోజా! పనికిరాని సామాను పడెయ్యటం కోసం ఎంతపెద్ద భవనం కట్టారో? ఈసినిమా వాళ్లు యీావరసని ఎంతెంత డబ్బు వృధా చేస్తారో గదా?" అన్నది అందులో ఒకపిల్ల.

"ఆకథ అంతటితో అయిపోలేదమ్మా! ఆభవనం ఏమిటో, అది ఎందుకు వుపయోగపడుతుందో మీలాంటి వారందరికీ చెప్పటానికి నాకు నెలకు మూడువేలు యిచ్చి నన్నిక్కడ పడేసి పెట్టారు" అన్నాడు కవి.

గుండుసూది

సచిత్ర మాసపత్రిక

సీరియల్ కథ. కథానిక, కళలకు, సాహిత్యానికి సంబంధించిన వ్యాసాలు, చిత్రసీమకు చెందిన వార్తలు, చిత్రాలు. ఫిలింతారల సంగ్రహచిత్రణ. త్రివర్ణ చిత్రాలు, యింకా అనేక ఆకర్షణీయమైన విషయాలతో, ముచ్చటైన ముద్రణతో ప్రతిఆంగ్లమాసం మొదటి తేదీన వెలువడును.

విడి ప్రతి వెల 8 అణాలు.

సంవత్సరం చందా రూ. 6-0-0

ఏజంట్లులేని పట్టణాలలో ఏజంట్లు కావలెను.

వివరాలకు:

గుండుసూది కార్యాలయము

26, గిడ్డంగి వీధి, మద్రాసు 1.